# సర్వారం చైర్మన్ ఎన్నిక అప్రజాస్వామ్యం



మనప్రజాప్రతినిధి//గరిడేపల్లి:సర్వారం సహకార సంఘం చైర్మన్ ఎన్నిక అప్రజాస్వామ్యమని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రమైన గరిడేపల్లి లో విలేకరులతో మాట్లాడుతూ సర్వారం సహకార సంఘంలో 13 సభ్యులు గాను టిఆర్ఎస్ తొమ్మిది మందితో వీరంరెడ్డి శింబిరెడ్డి ప్రజాస్వామ్యబద్ధంగా చైర్మన్గా ఎన్నికయ్యాలని, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండుసార్లు అవిశ్వాస తీర్మానం పెట్టిన చైర్మన్ కు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం వీగిపోయి టిఆర్ఎస్ శంబిరెడ్డి నెగ్గినప్పటికీ సొసైటీని రద్దు చేయడం చట్టానికి వ్యతిరేకమన్నారు. మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఆదేశాలతో ప్రజాస్వామ్యంగా ఎన్నుకోబడిన సహకార సంఘం చైర్మన్ ఎన్నికను రద్దు చేశారని, ఎందుకు రద్దు చేశారో కారణాలు తెలపాలని ఆయన ప్రశ్నించారు. సొసైటీలో బలం లేకున్నప్పటికీ అధికార బలంతో చైర్మన్ పదవిని కైవసం చేసుకోవడం కోసం నీచమైన దుర్మార్గమైన

**-బిఆర్ఎస్ హుజూర్నగర్ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి**

ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా పనులు చేయడం ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థాయికి తగదన్నారు. నియోజకవర్గంలో అరాచకాలు పెరిగాయని, టిఆర్ఎస్ కార్యకర్తల పై కేసులు పెట్టి నిర్బంధాలు విధిస్తున్నారని, చింతలపాలెం మఠంపల్లి మండలాల్లో పలువురుపై బైండ్ వర్ కేసులు పెట్టారని, దుర్మార్గమైన పాలనతో అప్రజాస్వామ్యంగా హుజూర్నగర్ నేరేడుచర్ల మున్సిపాలిటీలు కైవసం చేసుకున్నారని, సర్వారం సొసైటీ రద్దు గల కారణాలు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వెంటనే తెలపాలని డిమాండ్ చేశారు. జిల్లా సహకార సంఘం కార్యాలయం ముందు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని, జిల్లా సహకార సంఘం అధికారి పద్మజ పై కోర్టులో కేసు వేస్తున్నామని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయమై సొసైటీ పరిధిలోని గ్రామాలు తిరిగి ప్రజల్లోకి తీసుకెళ్తామని, న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు. అధికార బలంతో అనధికారికంగా ఏర్పాటుచేసిన తాత్కాలిక కమిటీని వెంటనే రద్దుచేసి, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కమిటీని పునరుద్ధించాలని ఆయన డిమాండ్ చేశారు.

# జనసేనపార్టీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం





మనప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి మండలం :శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజుల స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా జనసేనపార్టీ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ మరియు పులిహోర పంపిణీ కార్యక్రమం ధర్మరాజుల స్వామి దేవాలయం వద్ద నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టేసాయి, కుమార్, కాపునాడు టౌన్ ప్రెసిడెంట్ మరియు జనసేన నాయకులు పగడాల ప్రతాప్, ఈర్ల చిరంజీవి, తొట్టంబేడు మండలం పేట చంద్ర ,సూరిబాబు, పర్వతాల హరికృష్ణ, మహేష్,గంధం,శ్రీను,లక్ష్మణ్,మణి,పసల సురేష్,చందు,రాజా,నవీన్ చంద్ర శేఖర్ వీర మహిళ కవిత తదితరులు పాల్గోన్నారు.

# వైఎస్ఆర్ పార్టీ హయములో స్కూల్ బ్యాగ్ బాగోలేదు



మనప్రజాప్రతినిధి//శ్రీకాకుళం జిల్లా : ఆమదాలవలస ప్రజా ప్రతినిధి దినపత్రిక సరుబుజ్జలి మండలం లో మరి ఇప్పుడు చూసుకున్నట్లయితే కూటమీ ప్రభుత్వం ఇచ్చిన స్కూల్ బ్యాగ్స్ ఏమైతే ఉన్నాయో ఎక్కడ టైలర్ షాపులు చూసిన కూటమి ప్రభుత్వం ఇచ్చినవంటే స్కూల్ బ్యాగ్ లే కనిపిస్తున్నాయి స్పెషల్ టీచింగ్ చేసి పంపించాను అని అన్నారు కూటమి ప్రభుత్వం చూసి అన్నాడు పిల్లలు యొక్క తల్లితండ్రులు దగ్గరుండి చేయించుకుంటున్నారు అది కూటమి ప్రభుత్వం ప్రత్యేకత

# కంచి కామకోటి పీఠాధిపతి రాక....



ప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా :గొప్ప విశిష్టతలు కలిగినది రామగిరి శ్రీ వాలీశ్వర స్వామి ఆలయం శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి రామగిరి శ్రీ వాలీశ్వర స్వామి ఆలయంలో కంచి కామకోటి పీఠాధిపతి తిరుపతి జిల్లా పిచ్చాటూరు మండలం రామగిరి శ్రీ వాలీశ్వర స్వామి ఆలయయానికి శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారు వేంచేశారు.ఆదివారం తొలి ఏకాదశి పర్వదినం ను పురస్కరించుకుని ఆలయానికి వేంచేసిన శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి ఆలయ ఈఓ హేమచంద్ర రావు, ప్రధాన అర్చకులు శంకర రాజ్ గురుక్కళ్ సాదర స్వాగతం పలికి సపర్యాలు చేశారు.ఈ సందర్భంగా శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారు గర్భాలయాల్లోని శ్రీ వాలీశ్వర స్వామి, శ్రీ కాళ భైరవ స్వామి, శ్రీ మరగదాంబిగ అమ్మవారు లతో పాటు ఆలయంలో కొలువై ఉన్న దేవత మూర్తులను దర్శించుకున్నారు.అంతకు ముందు ఆలయ ప్రాంగణంలో కలియ తిరిగి పుష్కరిణీ లోని నంది తీర్థాన్ని సేవించారు. శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారు మాట్లాడుతూ ప్రాచీనమైన ఈ ఆలయం గొప్ప విశిష్టతలు కలిగి ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఈ ఆలయ నిర్వహణ బాగుందని స్వామివారు కితాబిచ్చారు. ఈ సందర్భంగా పల్లవుల కాలం నాటి ఆలయ స్థల పురాణం, విశిష్టతలను ఆలయ అర్చకులు శంకర రాజ్ గురుక్కాల్ శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారికి వివరించారు.ఏడాది ఏప్రిల్ 30న శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి గా దీక్షను స్వీకరించి శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారు అనతి కాలంలోనే రామగిరి ఆలయాన్ని సందర్శించడం సంతోషంగా ఉందని అర్చకులు, ఆలయ ఈఓ తెలిపారు.

# మేం వితంతువులం కాదా బాబూ?..




ఆమదాలవలస//ప్రజాప్రతినిధి దినపత్రిక: సరుబుజ్జిలి మండలం : జీవితకాలం తోడునీడుగా బతకాల్సిన వారు అర్ధాంతరంగా ఆయుష్షు తీరిపోయి తను చాలించడంతో ఒంటరిగా జీవితం నెట్టుకు రావాల్సి పరిస్థితి వారిది. ఆర్థికస్థోమత లేక ప్రభుత్వం పింఛను రూపంలో చేయూత అందిస్తోందని ఆశగా ఎదురుచూసిన వారికి నిరాశే మిగులుతుంది. సమాజంలో అనేక అవమానాలను భరిస్తూ మేమేం చేశాం పాపం%ా% మాకెందుకు ఈ శాపం అంటూ రోధిస్తున్న వితంతువులు ఎందరో. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ గత ప్రభుత్వం నుంచి దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఏళ్ల తరబడి వితంతు పెన్షన్ కోసం ఎదురుచూసిన వారి కంటే కొద్దికాలంలో వితంతువులుగా మారిన మహిళలకు పెన్షన్ వస్తూ తమకు రాకపోవడంతో మేము వితంతువులం కాదా బాబు అంటూ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నా తీరును చూసిన వారికి కంటతడి తెప్పించక మానదు. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం వల్ల ఏళ్ల తరబడి వితంతువులుగా మారిన వారికి అవస్థలు తప్పడం లేదు. కొంతకాలంగా ప్రారంభానికి నోచుకోని పింఛన్ల నమోదు ప్రక్రియ కార్యక్రమం గతేడాది నవంబర్ నుంచి పనిచేస్తుంది. ఈ ప్రక్రియ ప్రారంభం కావడంతో వితంతువులందర్లో ఆనందాలకు అవధుల్లేకుండా పోయాయి. కానీ ఇంతలోనే గతేడాది వితంతువులుగా మారిన వారిని వెబెసైట్ తీసుకోకపోవడంతో వారిలో కలవరం మొదలైంది. 2024 నవంబర్ నుంచి వితంతువులుగా మారిన వారికి మాత్రమే వెబ్సైట్లో దరఖాస్తు చేసుకునే ఆస్కారం కల్పిస్తుంది. దీంతో మండలంలోని 21 పంచాయతీల్లో ఏళ్ల తరబడి ఎదురుచూస్తూ ఉన్న వితంతువులు ఆయా కార్యాలయాల చుట్టూ తిరిగినా అధికారులు చేతులెత్తేస్తున్నారు. ప్రభుత్వ వెబ్సైట్‌లో ఉన్న కాస్త లోపాన్ని సవరణ చేస్తే తప్ప ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న వితంతువులకు పెన్షన్ వచ్చే ఆస్కారం లేదు. ఇప్పటికే ఈ పెన్షన్ కోసం గత ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఎన్నికల నిబంధనలు అడ్డు రావడంతో అలాగే ఉండిపోయారు. కూటమి ప్రభుత్వం వితంతు పెన్షన్లకు అవకాశం కల్పించినప్పటికీ పాత వారికి చోటు దక్కడం లేదు

# జయప్రదం చేయండి



సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జులై 06: ఈనెల తొమ్మిదిన దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను, గ్రామీణ ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాల్లో కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం రావి వీరవెంకయ్య భవన్ లో సత్తుపల్లి పార్టీ మండల కమిటీ సమావేశం అయినంపూడి సనందరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ కార్మికుల, గ్రామీణ పేదల శ్రమను కార్పొరేట్ శక్తుల లాభాల కోసం పాలకులు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. 2014 నుండి అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం పరిశ్రమలతో పాటు, వ్యవసాయ రంగంలోనూ అనేక ప్రతికూలమైన విధానాలను అమలు చేస్తుందని అన్నారు. కోవిడ్ సమయంలో ప్రవేశపెట్టిన మూడు వ్యవసాయ చట్టాలు, కార్మిక కోడ్ లు వంటి చర్యలు ప్రజా వ్యతిరేకమైనవి అని అన్నారు. చరిత్రాత్మక ఉద్యమంతో వాటిని మోదీ ప్రభుత్వం పక్కనపెట్టి దొడ్డిదారిన మరో రూపంలో అమలుకు పూనుకుంటుందని విమర్శించారు. కార్మిక కోడ్ లు ద్వారా కార్మికుల హక్కుల కాలరాసి, పారిశ్రామిక యాజమాన్లకు అధికారాలు ఇవ్వడానికే ప్రయత్నిస్తున్నారని విమర్శించారు, గ్రామీణ ఉపాధి పథకం పటిష్టం చేయడానికి బదులు నిధులు తగ్గిస్తూ ఉపాధి హామీని ఉరితీస్తున్నారని అన్నారు. పని దినాలను 200 కి పెంచాలన్న డిమాండ్ ను పట్టించుకోను లేదని, రోజు కూలి రూ. 600 లు గా నిర్ణయించాలనే డిమాండ్ మోడీ ప్రభుత్వానికి చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లు ఉందని అన్నారు. గ్రామీణ ఉపాధి, ఆహార భద్రత, గృహ హక్కు, విద్యుత్ ప్రైవేట్ కరణ వ్యతిరేకత, దళిత, ఆదివాసి, మహిళ హక్కులు, కౌలు రైతు గుర్తింపు, మద్దతు ధర కై కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్లతో నిర్వహిస్తున్న సమ్మెలో, నిరసన కార్యక్రమాల్లో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని జయప్రదం చేయాలని జాజిరి శ్రీనివాస్ కోరారు. ఈ సమావేశంలో సిపిఎం సత్తుపల్లి మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, మండల కమిటీ సభ్యులు వేపులపాటి కుమారస్వామి, యలగం కృష్ణ, కువ్వారపు లక్ష్మణరావు, ముత్తిని శ్రీను, బండి వేలాద్రి, యలగం రాములు, కొత్తపల్లి రఘు, కేలోత్ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా స్పందన కరువు...?








మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :మూడు నెలలు గడిచినా పరిష్కారం నిల్ ఖమ్మం : ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నారు. స్వయంగా జిల్లా కలెక్టర్ కు తమ గోడు వెల్లపోసుకుంటే ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ప్రజలు కోటి ఆశలతో ప్రజావాణి కి వస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో ఆయా విభాగాల అధికారులు అంతగా చొరవ చూపడం లేదు. ఫలితంగా బాధితుల బాధలు తీర్చే నాధుడే కరువయ్యాడు. మూడు నెలలు గడిచిన స్పందన లేదు ముదిగొండ మండలం మాదాపురం గ్రామానికి చెందిన పడిశాల మధుసూదన్ రావు 2023 సంవత్సరం అక్టోబర్ నెలలో సిసి రోడ్డు నిర్మాణం పూర్తి చేశాడు. నేటి వరకు దానికి సంబంధించిన బిల్లు విడుదల కాలేదు. ఇదేమిటని ఆరా తీసేందుకు పలుమార్లు సంబంధిత కార్యాలయానికి మధుసూదన్ రావు వెళ్లగా అధికారుల నుండి సరైన సమాధానం రాలేదు. దీంతో విసిగి వేసారిన బాధితుడు సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని అడిగాడు. అయినప్పటికీ అధికారులు సరియైన సమాచారం ఇవ్వకుండా చేతులు దులుపుకున్నారు. దీనిపై మరింత సమగ్రంగా లోతుగా వివరాలు సేకరించగా అసలు ఆ వర్కు ఇంకా స్టార్ట్ చేయని జాబితాలో అధికారులు చేర్చారు. ఇది పంచాయతీరాజ్ అధికారుల తీవ్ర నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం. పని పూర్తి చేసి మూడేళ్లు గడిచినప్పటికీ అసలు పని పూర్తి కాలేదు అని చూపించడం, ఇదేమని ప్రశ్నించిన బాధితుడిని పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తూ కార్యాలయం చుట్టూ తిప్పుతూ వేధిస్తున్నారని బాధితులు పేర్కొన్నాడు. దీంతో మరింత మనోవేదనకు గురైన మధుసూదన్ రావు 2025 మార్చి నెల 17వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణిలో సమస్యపై ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదును స్వీకరించిన అడిషనల్ కలెక్టర్ సంబంధిత ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయానికి ఫిర్యాదును పరిశీలించి న్యాయం చేయాలని ఆదేశించారు. ఫిర్యాదు చేసి మూడు నెలలు గడిచినప్పటికీ నేటికీ మధుసూదన్ రావుకు న్యాయం జరగలేదు. స్వయంగా జిల్లా ప్రజావాణిలోనే ఫిర్యాదు చేసినప్పటికీ న్యాయం జరగకపోవడంతో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలోకి బాధితుడు . ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి వాటి స్థితిగతులు తెలుసుకొని మధుసూదన్ రావు లాంటి బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పని పూర్తయినప్పటికీ అసలు పనే ప్రారంభించలేదని జాబితాలో చేర్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

# స్మార్ట్ మీటర్లు వద్దు... పాత మీటర్లే ముద్దు

మనప్రజాప్రతినిధి//రేణిగుంట:స్మార్ట్ మీటర్ల వినియోగంతో బెంబేలెత్తిపోతున్న చిరు వ్యాపారస్తులు....రేణిగుంట కు చెందిన శంకర్ రెడ్డి నిరుద్యోగ యువకుడు తల స్వసక్తితో పాత చెక్పోస్ట్ కూడలి వద్ద సిమెంట్ బ్రిక్స్ తయారుచేసి విక్రయిస్తూ అలాగే నాలుగు కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.జూలై నెల స్మార్ట్ మీటర్ బిల్లు 20వేల రూ. రావడంతో శంకర్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై తన నిస్సహాయతను వ్యక్తం చేశాడు.మామూలు మీటరు ఉన్నప్పుడు 3000 రూ. నుండి 7,000 రూ. లోపల కరెంట్ బిల్లు వచ్చేదని వాపోయాడు.పవన్ కళ్యాణ్ చొరవ తీసుకొని స్మార్ట్ మీటర్లు ఎత్తివేసి, పాత వాటినే కొనసాగించాలని ఆయన అభిమానగా ఆయనకు ఓట్లు వేసి, మరి కొందరి దగ్గర ఓట్లు వేయించామని ప్రాధేయ పడుతూ వెల్లడించారు.



-స్మార్ట్ మీటర్ల వినియోగంతో బెంబేలెత్తిపోతున్న చిరు వ్యాపారస్తులు....



# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్:జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక బాలాజీ నగర్లో మహనీయుల చౌరస్తాలో భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ గారి 89వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన సందర్భంగా, మాజీ కార్పొరేటర్ కారింగుల నిహారిక మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర సమరయోధులు, భారతదేశ మాజీ ఉప ప్రధాన మంత్రి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల కోసం బడుగు బలహీన వర్గాల కోసం ,



ఎంతో కృషి చేశారు, అదేవిధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పార్లమెంట్లో పొందుపరిచి స్త్రీల హక్కుల కోసం కూడా పోరాడినారు, అనీ, చెప్పుకోవచ్చు అన్నారు, ఒక్క మాటలో. చెప్పాలంటే.డా. బి. అర్ అంబేత్కర్ రైటర్,బాబు జగ్జీవన్ రామ్ ఫైటర్ అని చెప్పుకోవచ్చు,అని తెలిపారు, అందుకే ఆదివారం రోజున అతని 89వ వర్ధంతి నీ ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా తదితరులు పాలుగోన్నారు, ఈ కార్యక్రమంలో, గడ్డం శ్రీనివాస్, అనిల్ కుమార్, బూడిద వెంకటేష్, రమేష్ చారి ,కొమ్ము ఇలా కాంత్ , రామగిరి విజయ శంకర్, గడ్డం గిరి, గాదె రమేష్, బి ఆర్ పి ఎస్ నిర్వాహకులు మహంకాళి భిక్షు తదితరులు పాల్గొన్నారు.

# రగ్బీ పోటీలకు ఏడుగురు ఎంపిక





మనప్రజాప్రతినిది//మెదక్ జిల్లా చేగుంట జులై 6: సికింద్రాబాద్ లోని జింఖానా గ్రౌండ్ లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 18 బాల,బాలికల, రగ్బీ పోటీల సెలక్షన్స్ లో మెదక్ జిల్లా నుండి ఏడుగురు క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని మెదక్ జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కర్ణం గణేష్ రవికుమార్, మల్లీశ్వరి తెలిపారు. ఎంపికైన వారిలో చేగుంట మండలకేంద్రం లోని ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్ కు చెందిన నందిని,దీపిక, సంపూర్ణ, స్టాండ్ బై గా అంకిత ఉన్నారు.బాలుర విభాగంలో తూప్రాన్ లోని బాలుర,గురుకుల కళాశాల చెందిన విష్ణు, శ్రీ చరణ్, రాకేష్, కార్తీక్ స్టాండ్ బై గా సెలెక్ట్ అయ్యాడు. బాలికల పోటీలు ఈనెల 8వ తేదీ నుండి పదవ తేదీ వరకు,ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్, లో జరిగే జాతీయస్థాయి రగ్బీ పోటీలలో పాల్గొంటారని,అలాగే బాలురు ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు డెహ్రాడూన్ లో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు మెదక్ జిల్లా టీంకు కోచులుగా నవీన్, రంగీలా, వ్యవహరించారు. మెదక్ జిల్లా నుంచి క్రీడాకారులు ఎంపికైనందుకు చేగుంట స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ సుమతి, రజిత,తూప్రాన్ తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాల ప్రిన్సిపల్ తారాసింగ్, హర్షం వ్యక్తం చేశారు

# కాలనీ సమస్యలు పరిష్కరిస్తా
## మంత్రి శ్రీ ధర్ బాబు




మనప్రజాప్రతినిధి//మేడ్చల్:మేడ్చల్ నియోజకవర్గం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తిరుమల మిడోస్ కాలనీ వాసుల యొక్క సమస్య లను జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ని కలిసిన మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి వారికీ వివరించడం జరిగింది.అందుకు మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి సమస్య లను పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంద సంజీవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొత్త చక్రపాణి గౌడ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మొహరం



మనప్రజాప్రతినిధి//చేగుంట జులై 6:చేగుంట మండల కేంద్రంలో ఘనంగా మొహరం వేడుకలు జరుపుకున్నారు, ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ మొహరం పండుగ త్యాగానికి,పతిక అని, మహమ్మద్ ప్రవక్త మనవళ్లు , ఇమామే హసేన్, ఇమామే హుస్సేన్, విరోచిత త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే పండుగ మొహరమని అన్నారు, మొహరం పండుగ ఇస్లామిక్, క్యాలెండర్ లో మొదటి నెలలో హిందూ ముస్లిం, కలిసి జరుపుకునే పండుగ అని, కర్బలా యుద్ధంలో ఇమామ్ హుస్సేన్,అతని అనుచరుల మరణాన్ని గుర్తు చేసుకునే పండగ మొహరం పండుగ. కేవలం ముస్లింలకు, మాత్రం కాకుండా, ఇతర మతాల, కలుసుకుని జరుపుకున్న ముఖ్యమైన సంస్కృతిగా పండుగ అని అన్నారు, మొహరం రోజున పీర్లలను ఉదయం డబ్బులతో గ్రామం లో, విధుల్లో కుండా,ఊరేగింపుగా తీసుకెళ్తారు, కొన్ని ప్రాంతాల్లో భక్తులు,తమ విశ్వాసాన్ని,చాటుకోవడానికి,ఒళ్ళు కోసుకోవడం, కోరడలతో కొట్టుకోవడం,వంటి ఆచారాలు కూడా పాటిస్తారు అని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ మొహమ్మద్ అలీ, షాబిల్,అలీ, అహ్మద్ అలీ, అజ్గర్ అలీ, జాఫర్, సాహెబ్, గౌస్, వాజిద్, సర్వర్, రఫీక్, సద్దాం, జానీ,షరీఫ్, బాబా,షకీల్, ముజ్జు తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల ఉపప్రధాని బాబుజగ్జీవన్ రామ్



మనప్రజాప్రతినిధి//సంగారెడ్డి జిల్లా:మాజీ ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రావు వర్ధంతిని పురస్కరించుకొని వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన శాసనసభ్యులు శ్రీ కొన్నింటి మాణిక్ రావు ఈ సంధర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ లిదళిత బహుజనుల సంక్షేమం కోసం అవిశ్రాంత కృషి చేసి, భారత ఉప ప్రధానిగా దేశానికి విశేష సేవలందించిన స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రావు గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తూ వారి ఆశయాలను కొనసాగించాలన్నారు ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,పాక్స్ చైర్మన్ మచ్చేందర్ ,సీనియర్ నాయకులు నామ రవికిరణ్,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప,యువ నాయకులు మర్తుజ,దీపక్ అప్పీ,రాథోడ్ భీమ్ రావు నాయక్,మోహన్,అశోక్ రెడ్డి,విజయ్ రాథోడ్,ప్రవీణ్ మెస్సీ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి ఘన నివాళులు



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్: సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర సమరయోధులు, భారతదేశ మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో తన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, కోటేష్ గౌడ్ , కార్పొరేటర్ గొడుగు వేణు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బల్లి శ్రీనివాస్, మహిళా రాష్ట్ర నాయకురాలు అనంతలక్ష్మి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లా వినయ్ కుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చింత విజయ, కాంగ్రెస్ నాయకులు కారింగుల రాజు గౌడ్, రాజు యాదవ్, దయాకర్, అరుణ, సాయి కృష్ణ, యాకచారి, నరసింహ, రాజశేఖర్ చారి , కొయ్యాడ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి నివాళి అర్పించిన ఎమ్మెల్యే



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ ఉప్పల్: దేశ సామాజిక న్యాయం సాధనకు గొప్ప కృషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రావు వర్ధంతి సందర్భంగా మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ లో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిది. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉపప్రధానిగా దేశసేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్, జంపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి సేవలో

## మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి......



మనప్రజాప్రతినిధి//శ్రీ కాళహస్తి :తొలి ఏకాదశి శుభ సందర్భంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే. తొలి ఏకాదశి శుభ సందర్భంగా శ్రీకాళహస్తి మండలం, తొండమాన్‌పురంలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న శ్రీకాళహస్తి మాజీ ఏమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు. అనంతరం కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శనం అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పగడాల రాజు, శివ యాదవ్, నియోజవర్గం వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్, దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్, బుల్లెట్ జయశ్యామ్,ఆవుల శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, రామచంద్ర రెడ్డి, కొల్లూరు హరినాథ్ నాయుడు,పెరుమాళ్ చౌదరి,వేలూరు రమేష్,షేక్ అస్లాం, ఫజల్, బాబు,జయ కృష్ణ,సూరి, రవి,సుధీర్,ఈశ్వర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# మృత్యుంజయ హోమం



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కాప్రా :డిఆర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ లో జరిగిన హోమం మరియు సీనియర్ సిటిజన్ ఆఫీస్ ప్రారంభం లో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ. భవాని నగర్ లో నెలకొన్న సమస్యలు డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు



తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి అధ్యక్షుడు శేఖర్ ప్రధాన కార్యదర్శి శ్రీ రాములు కాలనీ వాసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ట్యూషన్ సెంటర్ ప్రారంభం



ప్రజాప్రతినిధి //రేణిగుంట మండలం :రేణిగుంట: మండలంలోని వెదుళ్ళ చెరువు ఎస్టి కాలనీ నందు ఆదివారం సాయంత్రం పద్మ మహిళ మండలి ఆధ్వర్యంలో పేద విద్యార్థి విద్యార్థులకు ఆదివారం ఉచిత ట్యూషన్ సెంటర్ ను ప్రారంభించారు. ముందుగా విద్యార్థిని విద్యార్థులకు విద్యాసామాగ్రిని నోట్ పుస్తకం ,పెన్ను, పెన్సిల్, రబ్బరు, ప్యాడు అందజేశారు. ఈ సందర్భంగా పద్మ మహిళా మండలి ప్రాజెక్టు ఆఫీసర్ జూలియన్ రాజు మాట్లాడుతూ... ప్రైవేటుగా ట్యూషన్ కు వెళ్లలేని పేద విద్యార్థులకు పద్మ మహిళా మండలి వారి సహకారంతో ఏర్పాటు చేశామని అన్నారు. పేద విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించడంలో భాగంగా ఈ ట్యూషన్ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులు విద్యాభ్యాసంతో మెరుగైన



ఫలితాలు సాధించేందుకు ఇలాంటి ట్యూషన్లు ఉపయోగపడతాయని అన్నారు. ట్యూషన్ అధ్యాపకరాలు విద్యార్థులకు మంచిగా బోధించి విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపాలని కోరారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పద్మ మహిళ మండలి సూపర్వైజర్ శ్రీనివాసులు, టీచర్ అపర్ణ, అంగన్వాడీ టీచర్ గంగాదేవి, మాజీ వార్డ్ మెంబర్ సుబ్రహ్మణ్యం, ప్రసాద్ పాల్గొన్నారు.

# సేవే మార్గంగా లయన్స్ క్లబ్ పని చేయాలి..

నేరేడుచర్ల మన ప్రజాప్రతిని దినపత్రిక ) :ప్రపంచవ్యాప్తంగా 47 వేల క్లబ్బులతో 1.40 వేల సభ్యతాలతో లయన్స్ క్లబ్ సేవలందిస్తుందని లయన్స్ క్లబ్ మల్టిపుల్ జిఎస్ టి కోఆర్డినేటర్ గోలి అమరేందర్ రెడ్డి తెలిపారు, ఆయన ఆదివారం నేరేడుచర్ల లోని రాచకొండ సీతారామ నరసయ్య టౌన్ హాల్లో లయన్స్ క్లబ్ 25వ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యత్వంలో భారతదేశము అమెరికా దేశానికి మించి అగ్రగామిగా నిలిచిందని పేర్కొన్నారు, సేవ ద్వారానే సమాజంలో గుర్తింపు లభిస్తుందని అన్నారు, నేరేడుచర్లలో లయన్స్ క్లబ్ భవన నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు, సేవా మార్గం ద్వారానే అద్భుత జీవితం లభిస్తుందని అన్నారు, గత సంవత్సరం కన్నా ఎక్కువ సేవా కార్యక్రమాలు చేపట్టాలని నూతన కార్యవర్గానికి సూచించారు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా గుండ్రెడ్డి సైదిరెడ్డి. ప్రధాన కార్యదర్శిగా షేక్ యూసుఫ్. కోశాధికారిగా సరికొప్పుల నాగేశ్వరరావు లతోపాటు ఉపాధ్యక్షులు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు, ఈ సమావేశంలో ఒకటవ డిస్ట్రిక్ట్ గవర్నర్ కె వి ప్రసాద్. ర రెండవ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోడ్ సతిష్ కుమార్. రీజియన్ చైర్మన్ కొండ సంతోష్. జి ఎం జె కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు. జోన్ చైర్మన్ లక్ష్మారెడ్డి. మాస్టర్ ఆఫ్ షెర్మని సుందరి నాగయ్య. డిస్టిక్ చైర్మన్లు బట్టు మధు. చల్లా ప్రభాకర్ రెడ్డి. యడవల్లి సత్యనారాయణ రెడ్డి. చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాం రెడ్డి. మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణరెడ్డి. మాజీ అధ్యక్షులు ఫోర్ రెడ్డి శ్రీరామ్ రెడ్డి. సుంకరి క్రాంతి కుమార్. జిలకర రామస్వామి. సుంకర క్రాంతి కుమార్. మాజీ కోశాధికారి రాచకొండ రామ్మోహన్ రావు. కొణతం ఆదిరెడ్డి. గుండా సత్యనారాయణ. చిత్రం విశ్వనాథం. కీత కనకారావు. రాచకొండ అంజయ్య. వల్లూరి మోహన్ రావు. వల్లంశెట్ల రమేష్ బాబు. కొణతం కృష్ణారెడ్డి. రాపోలు నవీన్. తక్కెళ్ళ నాగార్జున. తదితరులు పాల్గొన్నారు



లయన్స్ క్లబ్ జీఎస్ టీ కోఆర్డినేటర్ అమరేందర్ రెడ్డి

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

సోమవారం జూలై 7 2025



# పాత విద్యుత్ స్తంభాలను దుర్వినియోగం చేయకండి

మనప్రజాప్రతినిది//మెదక్ జిల్లా చేగుంట జులై 06: మెదక్ పట్టణంలోని మెయిన్ రోడ్డు లో గల డివైడర్,లో నుండి గతంలో మున్సిపల్, ఆర్ అండ్ బి, అధికారులు వేసినటువంటి విద్యుత్ స్తంభాలను తీసివేసి హైవే అథారిటీ వారు వేస్తున్నటువంటి కొత్త విద్యుత్ స్తంభాల నిర్మాణంతో, పాత విద్యుత్ స్తంభాలను స్క్రాప్ కింద దుర్వినియోగం చేయకుండా,మున్సిపల్ అధికారులు మెదక్ పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డు, నుండి ఆర్ అండ్ బి రోడ్ వరకు అదేవిధంగా,బంగ్ల చెరువు, పిట్లం చెరువు, మల్లం చెరువు, మినీ ట్యాంక్ బండ్, స్మశాన వాటికల, దగ్గర ముఖ్యమైన పార్కులలో, ఆ విద్యుత్ స్తంభాలను, నిర్మించాలని, మున్సిపల్ అధికారులను కోరుతూ, తొందరలోనే మాజీ శాసనసభ్యురాలు పద్మాదేవేందర్ రెడ్డి, నాయకత్వంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు బట్టి జగపతి,మల్లికార్జున గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్లతో, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని ఇస్తామని. పాత స్తంభాలను, దుర్వినియోగ పరిస్తే ఊరుకునేది లేదు, మెదక్ పట్టణంలో ముఖ్యమైన చౌరస్తాల్లో కూడా ఈ పాత పాత విద్యుత్ స్తంభాలు వేయాలని, మున్సిపల్ అధికారులకు, మెదక్ పట్టణ బిఆర్ఎస్ కమిటీ డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు



# ఎస్ఐకి ఘనంగా సన్మానం

ఎల్లారెడ్డిపేట//మనప్రజాప్రతి నిధి: ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామానికి చెందిన అంబేద్కర్ మాల యువజన సంఘం సభ్యులు ఎల్లారెడ్డిపేట మండల నూతన ఎస్సై గారిని శాలువతో సత్కరించి గౌరవించడం జరిగినది సంఘం కుల సంఘం పెద్ద మనుషులు చింతల కొండయ్య ఉత్తం బాల మల్లయ్య భక్తుల యాదగిరి చింతల రాజు చీకట్ల ప్రవీణు బందుక శ్రీను బైండ్ల బిక్షపతి గొల్లపెల్లి లింగయ్య చీకట్ల మల్లయ్య తదితరులు కుల సంఘం సభ్యులు కలవడం జరిగింది



# ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట్ భూంపల్లి:పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు ఎమ్ ఆర్ పి ఎస్ సవస్థగత నిర్మాణంలో భాగంగా సిద్ధిపేట జిల్లా అక్బర్పేట్ భూంపల్లి మండలం గ్రామంలో యువకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఎమ్ ఆర్ పి ఎస్ ఎమ్ ఎస్ పి అక్బర్ పేట భూ%శీ%పల్లి మండలం ఇంచార్జ్ కాకి కొండలు మాదిగ జీడిపల్లి రాజశేఖర్ మాదిగ మరియు ఎమ్ ఆర్ పి ఎస్ ఉపాధ్యక్షుడు గడ్డం యాదగిరి మాదిగ ఎమ్ ఎస్ పి అధికార ప్రతినిధి ముచ్చినపల్లి దుబ్బరాజ్యం మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. 30 సంవత్సరాల ఎమ్ ఆర్ పి ఎస్ ఉద్యమ ప్రస్థానం మాదిగలకు జరిగిన మేలు సమాజానికి చేసిన సేవ సంక్షేమ పథకాలు అలాగే ప్రస్తుతం 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చేయడం మొదలగు అంశాల మీద మాదిగ ప్రజలతో యువకులతో మాట్లాడడం జరిగింది.ప్రతి గ్రామంలో యమ్ ఆర్ పి ఎస్ జెండా గద్దెను నిర్మించాలి నూతన గ్రామ కమిటీలు జెండాలు ఎగుర వేయాలి ప్రతి యువకుడు బాధ్యత తీసుకొని జులై 07 తారీఖు 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మాదిగ వాడల్లో పండుగ వాతావరణాన్ని సృష్టించాలి అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో కుల పెద్దలు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మార్పీఎస్ గద్దెలకు భూమి పూజ చేయడం జరిగింది గ్రామ మాదిగ ప్రజలు యువకులు పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా మొహరం పండగ

మనప్రజాప్రతినిధి//టేక్మాల్:టేక్మాల్ మండల కేంద్రంలోనీ మొహర్రం వేడుకలు ఘనంగా జరిగాయి. డప్పు చప్పుళ్ళతో, దూల ఆట పాటలతో కులమతాలకు అతీతంగా పండగను నిర్వహించారు. పల్లె పేరు, లాలూ సాబు, దూద్ పీరూ లకు ప్రజలు తమ క్షేమం కోరుతూ మొక్కులు చెల్లించుకున్నారు. టేక్మాల్ మండల పరిధిలోని గొల్లగూడం, సాలోజిపల్లి,ఏక్లాస్పూర్, ఎల్లంపల్లి, చల్లపల్లి, హాసన్ మొహమ్మద్ పల్లి, పలు తండాలు మొదలు కొని తదితర గ్రామాల ప్రజలు భారీగా పాల్గొన్నారు.



# జూలై 7న ఊరూరా ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేయాలి

**-ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి -సిద్దిపేట జిల్లా కో ఇంచార్జి ముక్క పల్లి రాజు మాదిగ**

**-ఇస్తారుగల్లా ఎల్లం మాదిగ దుబ్బాక నియోజక వర్గం ఇంచార్జి**



మనప్రజాప్రతినిధి//దుబ్బాక:– ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ చేసిన 30ఏళ్ల పోరాటం విజయం సాధించిందని, ఈ సందర్భంగా జులై 7న రాబోతున్న రాబోతున్న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా చేసుకొని ఊరూరా పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ జెండాలను ఎగురవేసి ప్రతి గ్రామంలో సంబరాలు నిర్వహించుకోవాలని సిద్దిపేట జిల్లా కో ఇంచార్జి ముక్కపల్లి రాజు మాదిగ అన్నారు.దుబ్బాక లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ " న్యాయం , ధర్మం మాదిగల పక్షాన ఉన్నది కనుకనే ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయం సాధించిందని అన్నారు.ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగలకు సంక్రమించిన 9% రిజర్వేషన్లను ఉపయోగించుకొని విద్యా ఉద్యోగ రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని చోట్ల ఎస్సీ వర్గీకరణ ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వకుండా మాదిగలను ఇబ్బందులకు గురి చేస్తోందని అన్నారు.ఎస్సీ వర్గీకరణ చట్టం ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణను ప్రతి శాఖ అమలు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జులై ,7 న ప్రతి గ్రామంలో దండోరా జెండాను ఆవిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి ఇస్తారుగల్లా ఎల్లం, ఎమ్మార్పీఎస్ దుబ్బాక మండలం అధ్యక్షులు దొమ్మట జోగయ్య మాదిగ చెక్కపల్లి రాజమల్లు దుబ్బాక బి జి ఆర్ సంఘం అధ్యక్షులు మరాఠీ బాబు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టర్ ఆవిష్కరణ

(సూర్యాపేట జూలై 06 మన ప్రజా ప్రతినిధి న్యూస్ ):సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం ఆధ్వర్యంలో జూలై 14 న ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్ గురించి జరగబోయే సమ్మె సంబంధించి పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మేడే మారయ్య మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా 20 వేల మంది ఆర్టిజన్ కార్మికులు విద్యుత్ సంస్థలో పనిచేస్తున్నారని వారందరినీ వెంటనే రెగ్యులర్ ఉద్యోగులుగా మార్చాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఆయన అన్నారు.అంతేకాకుండా జూలై 14 లోపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ సమస్యలను పరిష్కరించకపోతే నిరవధిక సమ్మెను చేస్తామని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ మేడే మారయ్య, ట్రాన్స్కో జిల్లా ప్రధాన కార్యదర్శి బండి నరేష్ గౌడ్, మునగాల సెక్షన్ లీడర్ బత్తిని రామారావు, మురళి, సాయి, లవకుశ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# నేరేడుచర్ల లో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతివేడుకలు ఘనంగా

నేరేడుచర్ల మనప్రజాప్రతినిధి//: అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని కృషి చేసిన సంఘ సంస్కర్త స్వతంత్ర సమరయోధుడు దళిత బహుజనుల కోసం అవిశ్రాంత్రా కృషిచేసి దేశానికి విశేష సేవలందించిన భారత మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి (39 ) వ, వర్ధంతి సందర్భంగా అహా మహనీయునికి ఘన నివాళులర్పించడం జరిగింది నేరేడుచర్ల మండల కేంద్రంలోని మెయిన్ చౌరస్తాలో వారి చిత్రపటానికి పూలమాలలు వేశారు నివాళులర్పించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు. నేరేడుచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇంజమూరి మల్లయ్య మాదిగ, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంద బిక్షం మాదిగ,టౌన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఇంజమూరి శ్రీకాంత్ మాదిగ, మండల ఉపాధ్యక్షులు సిద్ధపంగా ఆర్కే మండల ఎమ్మార్పీఎస్ నాయకులు వడ్లమూడి ఉపేందర్ మాదిగ, మాజీ సర్పంచ్ పల్లెపంగ నాగరాజు, ఎమ్మార్పీస్ ఉపాధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య మాదిగ , మండల ప్రధాన కార్యదర్శి మిడతపల్లి శ్రీను మాదిగ, ఎల్ శ్రీను, పి మధు, ఎన్ శంకర్, కే శ్రీను, అశోక్,శ్రీరాములు పాల్గొన్నారు

